# మన'వే'మన పద్యాలు

ఆ.వె. తామసించి చేయ తగదెట్టి కార్యంబు
వేగిరింప నదియు విషమెయగును
పచ్చికాయ దెచ్చి బడవేయ ఫలమౌనె?
విశ్వదాభిరామ వినుర వేమ!

తాత్పర్యము: పచ్చికాయను తొందరపడి తింటే అది పండు అవుతుందా? అలాగే పండును నిల్వ జేసి ఉంచితే అది కుళ్ళిపోతుంది. ఏ సమయానికి చేయవలసిన పనిని అప్పుడే చేయాలి. అంతే గాని తొందర పడి ముందుచేసినా, ఆలస్యముగా చేసినా అది వ్యర్థమవుతుంది.

ఆ.వె. గురువు తానుయయ్యి గుణమించుకయులేక
చందమామకిచ్చే శాపమతడు
గురుడు కోపమూనగూడ దెప్పటికైన
విశ్వదాభిరామ వినుర వేమ!

తాత్పర్యము: తాను గురువైనను ఓర్పునకు బదులు కోపము చెంది బృహస్పతి చంద్రున్ని శపించాడు. గురువైన వానికి కోపముతగదు.

*(ఇందులో కొంత భాగము స్వామి చిదాత్మానందగారి 'వేమన పద్యములు - అంతరార్థము' ప్రవచనములలో ఒంట పట్టించుకున్న సారాంశము. పూజ్య శ్రీ స్వామి చిదాత్మానంద గారికి ధన్యవాదములతో...)*

<u>మీకు తెలుసా?</u>

వేమన పద్యములు చాలవరకు ఆటవెలది పద్యములు.
సుమతీ శతక పద్యములు కంద పద్యములు.